Auction Date: 09.12.2026 - THANE DISTRICT - CHERAI-THANE: 3375001467, 3375001574, 3375001605, 3375001628, 3375001629, 3375001647, 3375001666, 3375001714, 3375001882, 3375001938, 3375001971, 3375002000, 3375002006, 3375002101, 3375002551. **KALWA:** 2077002205, 2077002246, 2077002337, 2077002436, 2077002462, 2077002470, 2077002517, 2077002596, 2077002745, 2077002751, 2077002920, 2077002999, 2077003017, 2077003042, 2077003052, 2077003053, 2077003055, 2077003084, 2077003131, 2077003149, 2077003178, 2077003202, 2077003232, 2077003253, 2077003256, 2077003257, 2077003283, 2077003395, 2077003488, 2077004413, 2077004482, 2077004484, 2077004506, 8000082077. **MIRA ROAD:** 1405004587, 1405004619, 1405004620, 1405004650, 1405004674, 1405004713, 1405004740, 1405004743, 1405004777, 1405004779, 1405004806, 1405004823, 1405004828, 1405004832, 1405004842, 1405004884, 1405004920, 1405004977, 1405004978, 1405004979, 1405004983, 1405005019, 1405005032, 1405005037, 1405005156, 1405005167, 1405005183, 1405005241, 1405005245, 1405005259, 1405005295, 1405005341, 1405005460, 1405005508, 1405005553, 1405005576, 1405005633, 1405005703, 1405005734, 1405005769, 1405005774, 1405005789, 1405005809, 1405005840, 1405005848, 1405005875, 1405005881, 1405005907, 1405005933, 1405005956, 1405005991, 1405006023, 1405006083, 1405006115, 1405006120, 1405006121, 1405006165, 1405006178, 1405006181, 1405006187, 1405006208, 1405006295, 1405006363, 1405006414, 1405006451, 1405006460, 1405006480, 1405006486, 1405006493, 1405006497, 1405006527, 1405006550, 1405006551, 1405007859, 1405008080, 1405008127, 8000261405, 8000281405. **MIRA-BHAYANDER:** 2228002409, 2228002483, 2228002540, 2228002557, 2228002576, 2228002615, 2228002625, 2228002629, 2228002636, 2228002644, 2228002645, 2228002647, 2228002653, 2228002669, 2228002705, 2228002707, 2228002730, 2228002774, 2228002785, 2228002859, 2228002892, 2228002902, 2228002928, 2228003113, 2228003137, 2228003147, 2228003148, 2228003164, 2228003297, 2228003336, 2228003343, 2228003377, 2228003431, 2228003492, 2228003546, 2228003624, 2228003631, 2228004755. **MUMBRA:** 4119002957, 4119003113, 4119003114, 4119003163, 4119003208, 4119003230, 4119003267, 4119003302, 4119003330, 4119003355, 4119003358, 4119003411, 4119003427, 4119003437, 4119003454, 4119003464, 4119003465, 4119003513, 4119003536, 4119003537, 4119003576, 4119003673, 4119003695, 4119003696, 4119003703, 4119003709, 4119003718, 4119003728, 4119003739, 4119003748, 4119003765, 4119003813, 4119003830, 4119003835, 4119003836, 4119003862, 4119003951, 4119003958, 4119003960, 4119003986, 4119004006, 4119004077, 4119004093, 4119004116, 4119004124, 4119004127, 4119004130, 4119004139, 4119004163, 4119004182, 4119004220, 4119004224, 4119004225, 8000044119, 8000144119, 8000494119. **NEW BHAYANDAR(W):** 1364002622, 1364003055, 1364003057, 1364003073, 1364003130, 1364003156, 1364003192, 1364003204, 1364003220, 1364003292, 1364003335, 1364003336, 1364003446, 1364003466, 1364003490, 1364003506, 1364003537, 1364003571, 1364003591, 1364003790, 1364003833, 1364003928, 1364003944, 1364004041, 1364004042, 1364004078, 1364004080, 1364004120, 1364004192, 1364004251, 1364004266, 1364004280, 1364004296, 1364004306, 1364004307, 1364004308, 1364004310, 1364004331, 1364005291, 1364005320, 1364005324, 1364005334, 1364005361, 1364005364, 1364005456, 1364005460, 1364005492, 8000401364, 8000451364, 8000931364, 8001211364, 8001301364, 8001371364, 8001381364. **POKHARAN ROAD THANE:** 0949004503, 0949004511, 0949004568, 0949004578, 0949004613, 0949004746, 0949004760, 0949004828, 0949004832, 0949004856, 0949004891, 0949004928, 0949004929, 0949004937, 0949004953, 0949004978, 0949005021, 0949005026, 0949005028, 0949005040, 0949005053, 0949005054, 0949005074, 0949005089, 0949005091, 0949005094, 0949005137, 0949005145, 0949005180, 0949005192, 0949005237, 0949005324, 0949005335, 0949005337, 0949005361, 0949005377, 0949005398, 0949005421, 0949005442, 0949005460, 0949005490, 0949005511, 0949005518, 0949005522, 0949005567, 0949005581, 0949005582, 0949005590, 0949005595, 0949005611, 0949005657, 0949005660, 0949005670, 0949005672, 0949005675, 0949005679, 0949005681, 0949005682, 0949005708, 0949005720, 0949005757, 0949005765, 0949005846, 0949005856, 0949005878, 0949005890, 0949005924, 0949005928, 0949006001, 0949006076, 0949006082, 0949006087, 0949006096, 0949006100, 0949006101, 0949006102, 0949006111, 0949006138, 0949006176, 0949006244, 0949006265, 0949007444, 0949007453, 0949007495, 0949007527, 0949007531, 0949007535, 0949007537, 0949007556, 0949007594, 0949007673, 0949007701. **THANE-KAPURBAWDI:** 2682003393, 2682003411, 2682003455, 2682003460, 2682003465, 2682003493, 2682003581, 2682003628, 2682003678, 2682003699, 2682003701, 2682003711, 2682003721, 2682003758, 2682003773, 2682003833, 2682003848, 2682003874, 2682003880, 2682003935, 2682004088, 2682004129, 2682004131, 2682004182, 2682004188, 2682004189, 2682004191, 2682004201, 2682004207, 2682004227, 2682004229, 2682004267, 2682004268, 2682004279, 2682004285, 2682004291, 2682004299, 2682004304, 2682004305, 2682004306, 2682004317, 2682004343, 2682004400, 2682004407, 2682004424, 2682004425, 2682004428, 2682004469, 2682004485, 2682004556, 2682004564, 2682004586, 2682004604, 2682004605, 2682004606, 2682004616, 2682004622, 2682004645, 2682004650, 2682004668, 2682004670, 2682004676, 2682004694, 2682004711, 2682004723, 2682004730, 2682004735, 2682004747, 2682004749, 2682005644, 2682005675, 2682005691, 2682005729, 2682005765, 2682005796. **THANE-KHOPAT:** 2469002415, 2469002475, 2469002486, 2469002516, 2469002619, 2469002623, 2469002630, 2469002666, 2469002669, 2469002685, 2469002907, 2469002908, 2469002920, 2469002921, 2469002924, 2469002935, 2469002974, 2469003000, 2469003007, 2469003068, 2469003118, 2469003132, 2469003204, 2469003841, 2469003858. **WAGLE ESTATE THANE:** 4492000217, 4492000235, 4492000281, 4492000605. **Auction Date: 10.12.2026 - THANE DISTRICT - AMBERNATH:** 0637005043, 0637005116, 0637005176, 0637005239, 0637005463, 0637005500, 0637005585, 0637005643, 0637005658, 0637005659, 0637005995, 0637006004, 0637006184, 0637006195, 0637006316, 0637006327, 0637006408, 0637006534, 0637006610, 0637006620, 0637006627, 0637006651, 0637006656, 0637006685, 0637006722, 0637006739, 0637006757, 0637006814, 0637006831, 0637006846, 0637006859, 0637006898, 0637006955, 0637006964, 0637006971, 0637006999, 0637007083, 0637008799, 0637008906, 0637008984, 0637009088, 0637009091, 8003560637, 8003720637, 8003970637, 8004820637, 8004980637, 8005120637. **AMBERNATH WEST-SVP ROAD:** 3327004223, 3327004246, 3327004851, 3327005026, 3327005045, 3327005046, 3327005080, 3327005229, 3327005248, 3327005256, 3327005365, 3327005399, 3327005400, 3327005401, 3327005414, 3327005416, 3327005433, 3327005458, 3327005498, 3327005499, 3327005515, 3327005530, 3327005551, 3327005553, 3327005605, 3327005611, 3327005623, 3327005626, 3327005679, 3327005815, 3327005816, 3327005826, 3327005843, 3327005845, 3327005851, 3327005995, 3327005996, 3327006016, 3327006018, 3327006091, 3327006111, 3327006128, 3327006144, 3327006150, 3327006151, 3327006189, 3327006211, 3327006242, 3327006249, 3327006257, 3327006258, 3327006260, 3327006261, 3327006264, 3327006266, 3327006304, 3327006329, 3327006380, 3327006382, 3327006431, 3327006591, 3327006729, 3327006797, 3327006808, 3327006810, 3327006816, 3327006819, 3327006825, 3327006857, 3327006893, 3327006916, 3327006921, 3327006929, 3327006961, 3327008420, 3327008588, 3327008589, 3327008611, 3327008703, 8000843327. **ASANGOAN-MUMBAI:** 2685002402, 2685002753, 2685002840, 2685002883, 2685002976, 2685002999, 2685003023, 2685003067, 2685003166, 2685003194, 2685003223, 2685003266, 2685003295, 2685003305, 2685003405, 2685003416, 2685003459, 2685003493, 2685003522, 2685003531, 2685003534, 2685003564, 2685003565, 2685003577, 2685003591, 2685003592, 2685003608, 2685003632, 2685003701, 2685003752, 2685003901, 2685003942, 2685004104, 2685004126, 2685005465, 2685005473, 2685005513, 2685005629, 2685005631, 2685005647, 8000342685, 8000522685. **BADLAPUR:** 1432006297, 1432006576, 1432006600, 1432006730, 1432006752, 1432006801, 1432006819, 1432006856, 1432006864, 1432006869, 1432006901, 1432006902, 1432006906, 1432006913, 1432007023, 1432007061, 1432007098, 1432007119, 1432007208, 1432007218, 1432007273, 1432007276, 1432007279, 1432007383, 1432007418, 1432007497, 1432007797, 1432007882, 1432007933, 1432007935, 1432008001, 1432008017, 1432008177, 1432008190, 1432008227, 1432008290, 1432008315, 1432008316, 1432008320, 1432008570, 1432008672, 1432008738, 1432008862, 1432008881, 1432008915, 1432009020, 1432011381, 1432011382, 1432011415, 1432011422, 8001021432, 8001101432. **BADLAPUR-EAST:** 2891003715, 2891004049, 2891004050, 2891004075, 2891004103, 2891004117, 2891004138, 2891004146, 2891004163, 2891004307, 2891004319, 2891004369, 2891004386, 2891004394, 2891004418, 2891004467, 2891004477, 2891004502, 2891004503, 2891004512, 2891004524, 2891004563, 2891004606, 2891004618, 2891004622, 2891004637, 2891004645, 2891004686, 2891004788, 2891004893, 2891004924, 2891004925, 2891005060, 2891005145, 2891005147, 2891005201, 2891005217, 2891005352, 2891005379, 2891005678, 2891005727, 2891005775, 2891005790, 2891007301, 2891007304, 2891007467, 8000642891. **BHIWANDI:** 0922002475, 0922002494, 0922002510, 0922002564, 0922002604, 0922002695, 0922002710, 0922002734, 0922002782, 0922002794, 0922002799, 0922002803, 0922002814, 0922002816, 0922002847, 0922002859, 0922002908, 0922002911, 0922003130, 0922003139, 0922003181, 0922003193, 0922003237, 0922003247, 0922003254, 0922003256, 0922003283, 0922003300, 0922003350, 0922003354, 0922003388, 0922003404, 0922003443, 0922003506, 0922003510, 0922003516, 0922003519, 0922003545, 0922003593, 0922003621, 0922003711, 0922003759, 0922005044, 0922005055. **BHIWANDI-ANJUR PHATA:** 3092001794, 3092001820, 3092001828, 3092001872, 3092001941, 3092001998, 3092002013, 3092002069, 3092002104, 3092002136, 3092002176, 3092002216, 3092002217, 3092002218, 3092002220, 3092002227, 3092002378, 3092002386, 3092002501, 3092002517, 3092002532, 3092002583, 3092002610, 3092002612, 3092002617, 3092002636, 3092002690, 3092002695, 3092002696, 3092002701, 3092002706, 3092002785, 3092002796, 3092002812, 3092002897, 3092002898, 3092002899, 3092002909, 3092002925, 3092003070, 3092004429, 3092004468, 8000373092, 8000563092. **DOMBIVALI EAST-MANPADA ROAD:** 2505000778, 2505000919, 2505000923, 2505004227, 2505004268, 2505004287, 2505004289, 2505004323, 2505004373, 2505004395, 2505004426, 2505004441, 2505004486, 2505004493, 2505004517, 2505004543, 2505004593, 2505004649, 2505004657, 2505004658, 2505004744, 2505004785, 2505004787, 2505004794, 2505004883, 2505004934, 2505004956, 2505004973, 2505005144, 2505005214, 2505005241, 2505005362, 2505005394, 2505005413, 2505005494, 2505005544, 2505005604, 2505005628, 2505005633, 2505005679, 2505005691, 2505005700, 2505005721, 2505005759, 2505005776, 2505005783, 2505005787, 2505005791, 2505005877, 2505005878, 2505005883, 2505005889, 2505005943, 2505005961, 2505005987, 2505005990, 2505006027, 2505006054, 2505006077, 2505006084, 2505006093, 2505006095, 2505006146, 2505006148, 2505006202, 2505006363, 2505006422, 2505006423, 2505006425, 2505006462, 2505006483, 2505006501, 2505006543, 2505006607, 2505006617, 2505006625, 2505006637, 2505006811, 2505008128, 2505008134, 2505008154, 2505008168, 2505008204, 2505008210, 2505008324, 2505008336, 2505008359, 2505008384, 2505008427, 8000312505, 8000662505. **DOMBIVLI WEST:** 1403003860, 1403003865, 1403003897, 1403003926, 1403003962, 1403003984, 1403004040, 1403004122, 1403004127, 1403004140, 1403004148, 1403004182, 1403004186, 1403004239, 1403004240, 1403004258, 1403004278, 1403004288, 1403004298, 1403004299, 1403004300, 1403004308, 1403004335, 1403004358, 1403004396, 1403004494, 1403004599, 1403004632, 1403004633, 1403004798, 1403004818, 1403004858, 1403004876, 1403005023, 1403005027, 1403005088, 1403005186, 1403005187, 1403005188, 1403005189, 1403005190, 1403005192, 1403005196, 1403005198, 1403005215, 1403005222, 1403005229, 1403005242, 1403005244, 1403005257, 1403005264, 1403005268, 1403005270, 1403005287, 1403005556, 1403005557, 1403005570, 1403005586, 1403005606, 1403005634, 1403005635, 1403005682, 1403007194, 1403007199, 1403007245, 1403007285, 1403007331, 1403007344, 8000011403. **KALYAN:** 0323004747, 0323004754, 0323004772, 0323004807, 0323004811, 0323004845, 0323004904, 0323004911, 0323005222, 0323005298, 0323005314, 0323005318, 0323005325, 0323005380, 0323005402, 0323005423, 0323005496, 0323005505, 0323005507, 0323005508, 0323005630, 0323005759, 0323005807, 0323005823, 0323005936, 0323005973, 0323006010, 0323006036, 0323006039, 0323006076, 0323006080, 0323006114, 0323006130, 0323006223, 0323006225, 0323006228, 0323006230, 0323006244, 0323006268, 0323006281, 0323006282, 0323006284, 0323006294, 0323006322, 0323006323, 0323006332, 0323006338, 0323006339, 0323006341, 0323006400, 0323006413, 0323006491, 0323006516, 0323006549, 0323006580, 0323006581, 0323006586, 0323006589, 0323006762, 0323006775, 0323006805, 0323006811, 0323006822, 0323006825, 0323006827, 0323006828, 0323006833, 0323006872, 0323006899, 0323006901, 0323006902, 0323006903, 0323006913, 0323007014, 0323007020, 0323007078, 0323007079, 0323007107, 0323007133, 0323008840, 0323008868, 0323008915, 0323008986, 0323009077. **KALYAN EAST-PUNE LINK ROAD:** 2406006181, 2406006234, 2406006380, 2406006430, 2406006533, 2406006573, 2406006605, 2406006612, 2406006617, 2406006637, 2406006714, 2406006717, 2406006718, 2406006777, 2406006818, 2406006890, 2406006898, 2406007017, 2406007028, 2406007049, 2406007055, 2406007057, 2406007151, 2406007253, 2406007264, 2406007265, 2406007273, 2406007317, 2406007331, 2406007353, 2406007375, 2406007396, 2406007549, 2406007797, 2406007850, 2406007879, 2406007916, 2406008006, 2406008007, 2406008022, 2406008088, 2406008103, 2406008181, 2406008202, 2406008231, 2406008251, 2406008262, 2406008263, 2406008288, 2406008290, 2406008302, 2406008308, 2406008319, 2406008326, 2406008327, 2406008339, 2406008449, 2406008454, 2406008455, 2406008462, 2406008478, 2406008519, 2406008550, 2406008584, 2406008632, 2406008675, 2406008688, 2406008716, 2406008732, 2406008779, 2406008786, 2406008831, 2406008851, 2406008868, 2406008876, 2406008883, 2406008982, 2406009208, 2406009211, 2406009251, 2406009305, 2406009480, 2406011931, 2406012034, 2406012073, 2406012117, 2406012203, 2406012228, 2406012282, 2406012358, 8000322406, 8000612406, 8000652406, 8000722406. **KALYAN KHADAKPADA:** 2549003914, 2549003992, 2549004031, 2549004053, 2549004102, 2549004154, 2549004206, 2549004208, 2549004220, 2549004272, 2549004273, 2549004274, 2549004283, 2549004330, 2549004404, 2549004507, 2549004544, 2549004545, 2549004546, 2549004548, 2549004651, 2549004655, 2549004734, 2549004802, 2549004829, 2549004862, 2549004863, 2549004866, 2549004911, 2549004913, 2549005025, 2549005034, 2549005085, 2549005093, 2549005111, 2549005112, 2549005123, 2549005141, 2549005163, 2549005166, 2549005168, 2549005176, 2549005178, 2549005183, 2549005206, 2549005235, 2549005243, 2549005272, 2549005274, 2549005327, 2549005358, 2549005371, 2549005403, 2549005456, 2549005518, 2549005554, 2549005677, 2549005697, 2549005714, 2549005728, 2549005747, 2549005748, 2549005773, 2549005775, 2549005777, 2549005803, 2549005804, 2549005815, 2549005864, 2549006106, 2549006501, 2549007087, 2549007102, 2549007112, 2549007123, 2549007156, 2549007158, 2549007200, 2549007207, 2549007212, 2549007258, 8000122549, 8000202549. **KALYAN WEST:** 0636003052, 0636003089, 0636003139, 0636003284, 0636003306, 0636003443, 0636003455, 0636003511, 0636003587, 0636003602, 0636003651, 0636003747, 0636003864, 0636003974, 0636004031, 0636004037, 0636004112, 0636004122, 0636004124, 0636004138, 0636004139, 0636004165, 0636004223, 0636004254, 0636004256, 0636004277, 0636004322, 0636004358, 0636004551, 0636004552, 0636004596, 0636004677, 0636004701, 0636004725, 0636004726, 0636004779, 0636004806, 0636004838, 0636004896, 0636004897, 0636004906, 0636004943, 0636004944, 0636004968, 0636004982, 0636004983, 0636004986, 0636004995, 0636005002, 0636005003, 0636005006, 0636005009, 0636005030, 0636005033, 0636006653, 0636006680, 0636006709, 0636006750, 0636006761, 0636006771, 8000090636. **KALYAN-KONGAON:** 2552002359, 2552002387, 2552002427, 2552002471, 2552002500, 2552002565, 2552002608, 2552002609, 2552002614, 2552002636, 2552002654, 2552002655, 2552002741, 2552002826, 2552002864, 2552002874, 2552002887, 2552002924, 2552002931, 2552002940, 2552002946, 2552002955, 2552003003, 2552003004, 2552003011, 2552003132, 2552003134, 2552003150, 2552003225, 2552003331, 2552004265, 2552004273. **KALYAN-RAMBAUG:** 2583001753, 2583001764, 2583001795, 2583001845, 2583001875, 2583001911, 2583001961, 2583001984, 2583002008, 2583002013, 2583002021, 2583002077, 2583002103, 2583002118, 2583002124, 2583002139, 2583002186, 2583002198, 2583002277, 2583002293, 2583002332, 2583002423, 2583002508, 2583002567, 2583002612, 2583002647, 2583002649, 2583002650, 2583002667, 2583002678, 2583002733, 2583002782, 2583002909, 2583002953, 2583003151, 2583003907, 2583004070, 2583004074. **MURBAD:** 2439003398, 2439005742, 2439007226, 2439007232, 2439007410, 2439007588, 2439007694, 2439007700, 2439007822, 2439007832, 2439007841, 2439007873, 2439007886, 2439007908, 2439007911, 2439007918, 2439007965, 2439007972, 2439007981, 2439008003, 2439008005, 2439008105, 2439008127, 2439008171, 2439008175, 2439008181, 2439008206, 2439008334, 2439008335, 2439008384, 2439008391, 2439008425, 2439008584, 2439008613, 2439008683, 2439008778, 2439008819, 2439008846, 2439008885, 2439008945, 2439008948, 2439008971, 2439008988, 2439008994, 2439009003, 2439009008, 2439009029, 2439009138, 2439009369, 2439009464, 2439009494, 2439009513, 2439009541, 2439011574, 2439011608, 2439011671, 2439011704, 2439011948, 2439012082, 2439012093, 8001012439. **SARALGAON:** 4117004594, 4117005271, 4117005355, 4117005370, 4117005393, 4117005440, 4117005481, 4117005504, 4117005579, 4117005595, 4117005607, 4117005630, 4117005658, 4117005690, 4117005716, 4117005731, 4117005803, 4117005864, 4117005879, 4117005964, 4117006057, 4117006164, 4117006181, 4117006280, 4117006306, 4117006315, 4117006436, 4117006439, 4117006450, 4117006457, 4117006472, 4117006474, 4117006490, 4117006499, 4117006515, 4117006535, 4117006575, 4117006576, 4117006586, 4117006595, 4117006631, 4117006669, 4117006680, 4117006684, 4117006694, 4117006698, 4117006705, 4117006839, 4117006867, 4117006878, 4117006887, 4117006911, 4117006942, 4117006992, 4117007001, 4117007008, 4117007016, 4117007027, 4117007056, 4117007107, 4117008495, 4117008529, 4117008600, 4117008761. **SHAHAD:** 2015002864, 2015002896, 2015003184, 2015003187, 2015003266, 2015003295, 2015003365, 2015003372, 2015003435, 2015003496, 2015003508, 2015003509, 2015003524, 2015003536, 2015003583, 2015003623, 2015003690, 2015003693, 2015003694, 2015003699, 2015003741, 2015003748, 2015003754, 2015003775, 2015003823, 2015003841, 2015003867, 2015003911, 2015003941, 2015003946, 2015003950, 2015003974, 2015004051, 2015004064, 2015004158, 2015004192, 2015004207, 2015004246, 2015004267, 2015004272, 2015004275, 2015004278, 2015004331, 2015004379, 2015004444, 2015004485, 2015004487, 2015004504, 2015005305. **SHAHPUR-THANE:** 2718006983, 2718007007, 2718007058, 2718007072, 2718007088, 2718007095, 2718007204, 2718007224, 2718007289, 2718007300, 2718007308, 2718007393, 2718007474, 2718007561, 2718007619, 2718007666, 2718007679, 2718007700, 2718007800, 2718007942, 2718007954, 2718007960, 2718007971, 2718008081, 2718008087, 2718008164, 2718008331, 2718008363, 2718008365, 2718008385, 2718008387, 2718008470, 2718008507, 2718008511, 2718008634, 2718008687, 2718008689, 2718008780, 2718008859, 2718008865, 2718008890, 2718008891, 2718008892, 2718008897, 2718008963, 2718008971, 2718008976, 2718009063, 2718009064, 2718009124, 2718009128, 2718009244, 2718009245, 2718009433, 2718009447, 2718009506, 2718009516, 2718009665, 2718009671, 2718009724, 2718009763, 2718009822, 2718009840, 2718009867, 2718009938, 2718010000, 2718010033, 2718010096, 2718010125, 2718010133, 2718010150, 2718012646, 2718012713, 2718012878, 2718012935, 2718012944, 2718013075. **TISGAON-KALYAN:** 3433005243, 3433005259, 3433005275, 3433005318, 3433005391, 3433005422, 3433005444, 3433005446, 3433005462, 3433005474, 3433005475, 3433005478, 3433005480, 3433005481, 3433005496, 3433005514, 3433005534, 3433005604, 3433005631, 3433005632, 3433005660, 3433005662, 3433005664, 3433005672, 3433005677, 3433005695, 3433005713, 3433005779, 3433005781, 3433005822, 3433005839, 3433005842, 3433005882, 3433006030, 3433006084, 3433006120, 3433006149, 3433006207, 3433006253, 3433006272, 3433006298, 3433006311, 3433006349, 3433006360, 3433006402, 3433006406, 3433006407, 3433006436, 3433006437, 3433006438, 3433006441, 3433006529, 3433006565, 3433006613, 3433006659, 3433006744, 3433006760, 3433006761, 3433006913, 3433006923, 3433006924, 3433006939, 3433006964, 3433007017, 3433007108, 3433008559, 8000343433. **ULHAS NAGAR:** 0689002652, 0689002684, 0689002698, 0689002788, 0689002790, 0689002996, 0689003043, 0689003192, 0689003193, 0689003280, 0689003521, 0689003531, 0689003599, 0689003643, 0689003671, 0689004533, 8000030689. **ULHASNAGAR-PRABHARAM MANDIR:** 2265000677, 2265001537, 2265002608, 2265002629, 2265002687, 2265002707, 2265002747, 2265002748, 2265002770, 2265002803, 2265002921, 2265002960, 2265002985, 2265002995, 2265003014, 2265003019, 2265003089, 2265003116, 2265003147, 2265003158, 2265003174, 2265003177, 2265003211, 2265003246, 2265003287, 2265003348, 2265003359, 2265003441, 2265003480, 2265003495, 2265003551, 2265003639, 2265003644, 2265003657, 2265003659, 2265003661, 2265003664, 2265003666, 2265003688, 2265003744, 2265003745, 2265003951, 2265003954, 2265003978, 2265003984, 2265004090, 2265004091, 2265004111, 2265005365, 2265005447, 8000782265, 8001002265, 8001232265. **ULLASNAGAR-OPP.LIGHT HOUSE:** 2057003610, 2057003629, 2057003703, 2057003748, 2057003920, 2057003922, 2057003967, 2057003978, 2057003987, 2057003993, 2057003995, 2057003999, 2057004005, 2057004017, 2057004018, 2057004019, 2057004040, 2057004062, 2057004068, 2057004131, 2057004202, 2057004206, 2057004233, 2057004280, 2057004311, 2057004312, 2057004335, 2057004378, 2057004393, 2057004506, 2057004535, 2057004600, 2057004645, 2057004702, 2057004737, 2057004741, 2057004757, 2057004790, 2057004806, 2057004808, 2057004844, 2057004850, 2057004926, 2057004932, 2057004933, 2057004934, 2057004951, 2057004952, 2057004953, 2057004960, 2057005006, 2057005021, 2057005031, 2057005034, 2057005090, 2057005098, 2057005116, 2057005139, 2057005141, 2057005189, 2057005306, 2057005363, 2057005404, 2057005522, 2057005523, 2057005524, 2057005538, 2057005546, 2057007079, 2057007101, 2057007268.

Auction will be conducted at respective branches. please note if the auction does not get completed on the same day due to any reasons, the same will be conducted on 19.12.2026 & 21.12.2026 at 10.00 am onwards at THANE DISTRICT - THANE-KAPURBAWDI: GROUND FLOOR, DHANLAXMI SERVICE , INDUSTRIAL ESTATE , , UNIT NO 10/B/1 ,UNIT NO 11/B/1, LBS MARG, GOKUL NAGAR , BESIDENAVNEET MOTORS & UNION BANK OF INDIA , THANE W , KAPURBAWDI , MAHARASHTRA , 400601, **THANE DISTRICT - KALYAN:** GROUND FLOOR, GUPTA SADAN, , SHOP NO-1, STATION ROAD, KOLSEWADI, OPPOSITEGURU KRUPA HOTEL , KALYAN (EAST), MAHARASHTRA , 421306 .The bidders are requested to produce photo id card ,Pan card .The successful bidder should transfer the money through RTGS.

MUTHOOT FINCORP LTD

'వీబీ-జీ రామ్ జీ' అమలుపై కేంద్రం ప్రశంసలు

తెలంగాణ ప్రభుత్వ కృషి అభినందనీయం: శివరాజ్ సింగ్ చౌహాన్



సాక్షి, హైదరాబాద్: వీబీ–జీ రామ్ జీ చట్టం అమలులో తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషిని కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశంసించారు. రాష్ట్రం లోని దాదాపు అన్ని గ్రామ పంచాయతీల్లో పనులు ప్రారంభించడంపై అభినందనలు తెలిపారు. గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించడంతో పాటు చట్టంలోని నిబంధనలను క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు ఇది నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్కకు కేంద్ర మంత్రి లేఖ రాశారు. వీబీ–జీ రామ్ జీ చట్టం అమలుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం చేసిన పలు సూచనలు, ప్రతిపాదనలపై స్పందిస్తూ ఈ లేఖ పంపించారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం రూ.3,825.3 కోట్ల నిధులు కేటాయించినట్లు శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. ఈ నిధులు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాల కల్పనతో పాటు కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించేందుకు దోహదపడతాయని తెలిపారు. వీబీ–జీ రామ్ జీ పథకం కింద తెలంగాణలో ఇప్పటివరకు 1.83 కోట్ల పనిదినాలు కల్పించినట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఉపాధి కల్పనలో రాష్ట్రం సాధించిన పురోగతిని అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ మరింత ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

తెలంగాణ ఆందోళనను పరిగణనలోకి తీసుకుంటాం

- క్రూడ్ పామాయిల్ దిగుమతి సుంకాలపై సమీక్షిస్తాం
- మంత్రి తుమ్మలకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి లేఖ



సాక్షి, హైదరాబాద్: దేశీయ ఆయిల్‌పామ్ రైతుల ప్రయోజనాల పరిరక్షణకు తెలంగాణ ప్రభుత్వం వ్యక్తం చేస్తున్న ఆందోళనలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర ఆహారం, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి హామీ ఇచ్చారు. క్రూడ్ పామాయిల్ దిగుమతులపై సుంకాలను అంతర్జాతీయ, దేశీయ మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రాసిన లేఖలో స్పష్టం చేశారు. దేశీయ ఆయిల్‌పామ్ రైతులకు గిట్టుబాటు ధర లభించాలంటే క్రూడ్ పామాయిల్ దిగుమతులపై సుంకాన్ని గతంలో ఉన్న 44 శాతానికి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతోంది. గతంలో 44 శాతంగా ఉన్న దిగుమతి సుంకాన్ని కేంద్రం క్రమంగా తగ్గిస్తూ ఈ ఏడాది సెప్టెంబర్‌లో 11 శాతానికి తీసుకొచ్చిందని తుమ్మల తెలిపారు. దీనివల్ల విదేశాల నుంచి చౌకగా పామాయిల్ దిగుమతులు పెరిగి దేశీయ రైతులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ప్రధాని నరేంద్ర మోదీతోపాటు కేంద్ర మంత్రులు శివరాజ్‌సింగ్ చౌహాన్, నిర్మలా సీతారామన్, ప్రహ్లాద్ జోషి, తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కుమార్, బీజేపీ ఎంపీలకు పలుమార్లు లేఖలు రాశామని తుమ్మల గుర్తుచేశారు. అంతర్జాతీయ, దేశీయ మార్కెట్ పరిస్థితులతోపాటు రైతులు, వంటనూనెల పరిశ్రమ, వినియోగదారుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని సుంకాలను సమీక్షిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు తుమ్మల పేర్కొన్నారు.

సత్తా చాటిన ఎస్సార్ యూనివర్సిటీ

క్యూఎస్ ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో స్థానం



ఎస్సార్ వర్సిటీ చాన్స్‌లర్ వరదారెడ్డి, పక్కన వీసీ దీపక్‌గార్గ్, రిజిస్ట్రార్ రమణారావు

కేయూ క్యాంపస్: భారతదేశ ఉన్నత విద్యారంగం అంతర్జాతీయ ప్రమాణాల దిశగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో వరంగల్‌లోని ఎస్సార్ యూనివర్సిటీ (ఎస్‌ఆర్‌యూ) ప్రతిష్టాత్మక క్యూఎస్ ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2027లో తొలిసారిగా స్థానం సంపాదించింది. తద్వారా అంతర్జాతీయ స్థాయిలో సత్తాను చాటిందని ఆ యూనివర్సిటీ చాన్స్‌లర్ ఎ.వరదారెడ్డి వెల్లడించారు. గురువారం హనుమకొండ కాకాజీ కాలనీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. క్యూఎస్ ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2027లో ఎస్సార్ యూనివర్సిటీ ఆసియాలో 701 నుంచి 710వ వరకు ర్యాంక్ బ్యాండ్‌లో స్థానం సంపాదించిందని తెలిపారు. దేశంలోని ప్రైవేటు వర్సిటీల్లోని 19వ స్థానం సంపాదించటంతోపాటు తెలుగు రాష్ట్రాల్లోని ప్రైవేట్ వర్సిటీల్లో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. తొలిసారిగా క్యూఎస్ ర్యాంకింగ్స్‌లో ప్రవేశించినప్పటికి ఆసియా స్థాయిలో ర్యాంకింగ్ పొందిన విశ్వవిద్యాలయాల్లో దాదాపు 60 సంస్థలను అధిగమించటం వర్సిటీ అంతర్జాతీయ ప్రస్థానంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా అయన అభివర్ణించారు. సమావేశంలో వర్సిటీ వీసీ ప్రొఫెసర్ దీపక్ గార్గ్, రిజిస్ట్రార్ పీవీ రమణారావు పాల్గొన్నారు.



వధూవరులు శ్రేయ-ఉజ్వల్‌తో వైఎస్ జగన్, భారతి దంపతులు. చిత్రంలో తమిళనాడు సీఎం విజయ్, సినీనటి త్రిష, ప్రముఖ పారిశ్రామిక వేత్త అదానీ దంపతులు, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దంపతులు

ఘనంగా శ్రేయ-ఉజ్వల్ వివాహం

- నూతన దంపతులకు వైఎస్ జగన్ దంపతుల ఆశీర్వాదం
- తమిళనాడు సీఎం విజయ్, సినీ నటి త్రిష, అదానీ, కేటీఆర్ దంపతులు హాజరు

సాక్షి, చెన్నై: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి సోదరుడు వైఎస్ జార్జిరెడ్డి కుమారుడు వైఎస్ అనిల్‌రెడ్డి, మాలిని దంపతుల కుమార్తె శ్రేయరెడ్డి, అంజన–గోవింద్ బిలాని దంపతుల కుమారుడు ఉజ్వల్‌ల వివాహం గురువారం చెన్నైలోని లీలా ప్యాలెస్‌లో కన్నుల పండువగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దంపతులు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్, ప్రముఖ సినీ నటి త్రిష, ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ దంపతులు, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దంపతులు హాజరై వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతులు సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పలువురు రాజకీయ, వ్యాపార రంగ ప్రముఖులు ఈ వివాహానికి విచ్చేయడంతో లీలా ప్యాలెస్ సందడిగా మారింది. కాగా, వైఎస్ జగన్ చెన్నైకి విచ్చేశారని తెలియడంతో పెద్ద సంఖ్యలో అభిమానులు ఘన స్వాగతం పలికారు. వైఎస్సార్‌సీపీ సేవాదళ్ తమిళనాడు అధ్యక్షుడు ఏకే జాకీర్ హుసేన్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు లీలా ప్యాలెస్ వద్ద స్వాగతం పలికారు. ఈ వివాహ కార్యక్రమానికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

హే రామ్.. సేవ్ ఆంధ్ర.. హే రామ్.. సేవ్ డెమొక్రసీ

ఇవి ఎలక్షన్స్ కాదు.. సెలక్షన్స్!

- ఎన్నికల ప్రక్రియను కబ్జాచేసి.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన చంద్రబాబు
- మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజం

సాక్షి, అమరావతి: 'రాష్ట్రంలోనే కాదు..దేశ చరిత్రలో కూడా ఎప్పుడూ ఎక్కడా ఇలాంటి ఎన్నికలు బహుశా ఎవరూ చూసి ఉండరు.. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలనేవి (ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలెక్షన్స్)ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఉన్న హక్కు. కానీ ఎన్నికల ప్రక్రియను పూర్తిగా కబ్జాచేసి చంద్రబాబు నిర్వహించిన ఈ ఎన్నికలను అసలు ఎన్నికలని ఎవరైనా అనగలరా?'అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. ఇవి ఎలక్షన్లా? సెలక్షన్లా? అనేది ప్రజాస్వామ్యం బ్రతికి ఉండాలని ఆశించే ప్రతీ ఒక్కరూ ఆలోచన చేయాలని కోరారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడారు. మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల్లో.. పురపాలక ఎన్నికల్లో టీడీపీ గూండాల ఆగడాలు.. వారికి పోలీసులు వత్తాసు పలికిన తీరు.. ఎస్ఈసీ(రాష్ట్ర ఎన్నికల కమిషన్) ప్రేక్షకపాత్ర పోషించిన వైనాన్ని సాక్ష్యాధారాలతో ఎత్తిచూపుతూ చంద్రబాబు సర్కార్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన తీరును ఎండగట్టారు. ''పూర్వం శకుని మాయాపాచికల గురించి చెప్పుకునే వాళ్లం. మాయా పాచికల్లో శకుని ఏ నెంబర్ కావాలంటే ఆ నెంబర్ వేసి ఆటను పూర్తిగా తనకు అనుకూలంగా మార్చుకునే వాడు. ఈ మాదిరిగా జూదాన్ని రిగ్ చేయడం వల్లనే కురుక్షేత్ర యుద్ధం ప్రారంభమైంది''అంటూ గుర్తు చేశారు. ''నిజంగా ఈరోజు శకుని మాయా పాచికల మాదిరిగా అధికార దుర్వినియోగంతో, రౌడీయిజంతో ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని రిగ్ చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ఈ ఎన్నికలు నిర్వహించారు. వ్యవస్థలన్నిటినీ తమ గుప్పెట్లో పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని ఇంతలా ఖూనీ చేసి ఈ ఎన్నికలు నిర్వహించడం రాబోయే తరాలకు తప్పుడు సంకేతాలివ్వడం కాదా?''అంటూ చంద్రబాబు సర్కార్‌ను నిలదీశారు. ''ఇంత దయనీయ పరిస్థితులకు చంద్రబాబు దిగజారిపోవడానికి కారణం.. ఎన్నికల ముందు సూపర్ సిక్స్, సూపర్ సెవన్ అంటూ ఇచ్చిన 143 హామీలను అమలు చేయకపోవడమే. ఎన్నికల ముందు ప్రతి ఇంటికీ వెళ్లి బాండ్ ఇచ్చారు. ఈ డబ్బులన్నీ మీ ఖాతాల్లో జమవుతాయని మాటిచ్చారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు వెన్నుపోటు పొడవడం, అవన్నీ మోసాలని తేలడంతో ప్రజలంతా నిలదీస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగితే ఎక్కడ తన అడ్రస్ గల్లంతవుతుందోనన్న భయంతోనే చంద్రబాబు ఎన్నికలను హైజాక్ చేశాడు'అంటూ జగన్ మండిపడ్డారు. మీడియా సమావేశంలో వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

సీఎం నుంచి ఆర్వో వరకు ఓ మాఫియా ముఠా

ఎన్నికల షెడ్యూల్ వచ్చిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులను బైండోవర్ పేరుతో పోలీస్ స్టేషన్లకు పిలిపించి బెదిరింపులు, అరెస్టులతో ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన పోలీసు వ్యవస్థ ఇంతగా దిగజారిపోవడం గమనించాల్సిన విషయం. టీడీపీ గూండాలతో పోలీసులు కుమ్మక్కై వైయస్‌ఆర్‌సీపీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారు. స్క్రూటినీ సమయంలో రిటర్నింగ్ అధికారులు నామినేషన్ పత్రాల్లోని పేపర్లను మాయం చేయడం, సంతకాలను ఫోర్జరీ చేయడం, నామినేషన్లను అడ్డగోలుగా తిరస్కరించారు. బలవంతపు విత్ డ్రాయల్స్ చేయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి కలెక్టర్లు, డీఐజీలు, ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఆర్‌ఓల వరకు ఒక మాఫియా



ముఠాలా ఏర్పడి తమ గుప్పిట్లోకి ఎలక్షన్ వ్యవస్థను తీసుకున్నారు. ఎన్నికల వ్యవస్థకు రిఫరీగా ఉండాల్సిన ఎస్ఈసీ సైతం చంద్రబాబుకు తొత్తుగా మారి ఈ ఎన్నికలు నిర్వహించారు.

కాళ్లు చేతులు కట్టి పోటీలో దిగమన్నారు

దేశంలో ఐదేళ్లకోసారి పార్టీ ఆధారంగా ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలు చూస్తున్నాం. ఎక్కడైనా ఏకగ్రీవమైనట్టు చూసామా ? బీజేపీ పోటీ చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ వాళ్లను నామినేషన్ వేయకుండా చేస్తారా? ఎక్కడైనా జరుగుతుందా? ఎమ్మెల్యేలు, ఎంపీ అభ్యర్థుల నామినేషన్లు స్క్రూటినీ పేరిట తిరస్కరించడం ఎక్కడైనా చూసామా? దేశ వ్యాప్తంగా మహా అయితే ఒకటో రెండో జరగడం గొప్ప. కానీ ఇక్కడ నామినేషన్ పర్వంలోనే 22 మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో చైర్మన్ అభ్యర్థులకు పోటీయే లేకుండా చేశారు. ఇంకొన్ని మున్సిపాల్టీల్లో మా పార్టీ నుంచి అన్ని చోట్ల పోటీలో లేకుండా చేశారు. ఏదైనా కార్పొరేషన్, మున్సిపాల్టీలో 40, 60, 80 వార్డులుంటే అన్ని చోట్ల పోటీ జరగాలి కదా'? కొన్ని చోట్ల కొన్ని వార్డుల్లో మాత్రమే పోటీలో ఉండేటట్టు చేశారు. ఉన్న ఆ కొందరికి కాళ్లు చేతులు కట్టి పోటీలో దిగమన్నారు. 40 వార్డులుంటే..20 వార్డులకు నామినేషన్లు వేయనీయలేదు. 20 వార్డులకు నామినేషన్లు వేసి కాళ్లు చేతులు కట్టినట్టు చేశారు. చివరకు ఇంత తీవ్రంగా దెబ్బతీసి కూడా పోలింగ్ రోజున బూత్‌లలోకి పోలింగ్‌ఏజెంట్లు కూర్చొనీయకుండా పోలీసులే టీడీపీరౌడీలతో కుమ్మక్కై అడ్డుకున్నారు.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ దౌర్జన్యం

ఈరోజు జరిగిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో నామినేషన్ల పర్వంలోనే 84 జెడ్పీటీసీ స్థానాల్లో మా పార్టీ తరపున నామినేషన్లు వేయనీకుండా దాడులు చేసి అడ్డుకున్నారు. వీరి ఆగడాలకు ఎదురొడ్డి నామినేషన్లు వేసిన పరిస్థితి ఉంటే స్క్రూటినీ పేరిట రిజక్ట్ చేశారు. ఇలా ఏకంగా 2,109 ఎంపీటీసీ స్థానాల్లో నామినేషన్ల పర్వంలోనే పోటీ లేకుండా చేసుకున్నారు. గడిచిన రెండ్రోజులుగా మా జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను అడ్డగోలుగా అరెస్ట్ చేశారు. పోలింగ్ ఏజెంట్లను పోలింగ్ బూత్‌ల్లో వెళ్లనీయకుండా టీడీపీ గూండాలతో కుమ్మక్కయి పోలీసులే అడ్డగించారు. పార్టీల ప్రాతిపదికన జరిగే ఎన్నికలైనప్పుడు ప్రతిపక్ష పార్టీగా ఉన్న ఏకైక పార్టీని పోటీచేయనీయకుండా అడ్డుకున్నప్పుడు వీటిని సెలక్షన్స్ అనాలే తప్ప ఎలక్షన్స్ అని ఎందుకంటున్నారు.

నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు రిగ్గింగే

స్థూలంగా ఈ ఎన్నికలు ఎలా జరిగాయంటే నామినేషన్లు రిగ్గింగ్.. నామినేషన్ల స్క్రూటినీ రిగ్గింగ్.. పోలింగ్ బూత్‌ల రిగ్గింగ్.. పోలింగ్ సైక్లింగ్, పోలింగ్ పర్సంటేజ్ రిగ్గింగ్, రాత్రి పూట బ్యాలెట్ బాక్సుల రిగ్గింగ్.. అంతా రిగ్గింగ్ మయం. చివరకు విశాఖపట్నంలో మా వాళ్లు గొడవ చేసిన తర్వాత స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్ వేసిన పరిస్థితి చూసాం. అంటే రాత్రి పూట బ్యాలెట్ బాక్సుల్లో కూడా రిగ్గింగ్ జరిగినట్టేకదా. ఇవన్నీ దాటుకుని మా వాళ్లు గెలిస్తే ఆ ఫలితాలను కూడా రిగ్గింగ్ చేస్తున్నారు. ఇలాంటి అన్యాయమైన ప్రమాణాలు నిర్దేశించి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి చంద్రబాబు వీటిని గెలుపుగా చెప్పుకోవడం, ఎల్లోమీడియా ఈ చంద్రబాబును భుజానకెత్తుకోవడం చూస్తుంటే..అసలు వీటిని ఎన్ని

ఏం చేశాడని చంద్రబాబుకు ఓటేస్తారు?

''సూపర్ సిక్స్ లేదు.. సూపర్ సెవన్ లేదు. మేనిఫెస్టోలో ఇచ్చిన 143 హామీలకు మంగళం. మూడేళ్లలో అన్ని వర్గాలనూ మోసం చేసిన చంద్రబాబుకు ప్రజలు ఎందుకు ఓటేస్తారు? ఏం చేశాడని ఓటేస్తారు?''అని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. 'హామీల వర్షం కురిపించి ఇంటింటికీ బాండ్లు.. అధికారంలోకి వచ్చాక ఒక్కొక్కటిగా హామీలకు తిలోదకాలు! అక్కాచెల్లెమ్మలకు సంక్షేమ పథకాలు దూరం.. విద్యార్థులకు విద్యాదీవెన కరువు.. నిరుద్యోగులకు భృతి లేదు.. రైతులకు భరోసా లేదు.. ఉద్యోగులకు ఇచ్చిన హామీల అమలు లేదు. మరోవైపు ప్రభుత్వ ఆస్తుల విక్రయాలు, స్కామ్‌ల ఆరోపణలు, మాఫియాల పెరుగుదల, శాంతిభద్రతలపై ఆందోళనలు. ఇదీ చంద్రబాబు మూడేళ్ల పాలన.. ఇందులో ఏం చూసి ప్రజలు ఓట్లేస్తారు?'అని ఆయన ప్రశ్నించారు. 'ఎన్నికలు నిజంగా స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగితే ఎక్కడ తన అడ్రస్ గల్లంతవుతుందోనన్న భయంతోనే చంద్రబాబు ఎన్నికల ప్రక్రియను పూర్తిగా హైజాక్ చేశాడు'అని జగన్ ధ్వజమెత్తారు.

రూ. 3.10 లక్షల బిల్లుకు రూ. లక్ష లంచం

ఏసీబీకి పట్టుబడిన మహబూబ్‌నగర్ డీవైఎస్‌ఓ, కాంట్రాక్ట్ టైపిస్ట్



పట్టుబడిన డీవైఎస్‌ఓ రాజశేఖర్, టైపిస్టు ఉమేశ్

మహబూబ్‌నగర్ క్రైం: ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దాడులు కొనసాగుతున్నా కొందరు అధికారులు లంచాలకు వెనుకాడటం లేదు. తాజాగా జిల్లా యువజన క్రీడల శాఖలో అవినీతి వ్యవహారం వెలుగుచూసింది. క్రీడాకారులకు ఆహారం అందించిన క్యాటరింగ్ బిల్లులు మంజూరు చేసేందుకు రూ.లక్ష లంచం డిమాండ్ చేసిన జిల్లా యువజన క్రీడల అధికారి (డీవైఎస్‌ఓ) జక్కుల రాజశేఖర్‌రెడ్డి, కాంట్రాక్ట్ టైపిస్ట్ ఉమేశ్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. గురువారం జిల్లా క్రీడా మైదానంలోని కార్యాలయంలో డబ్బులు తీసుకుంటున్న సమయంలో ఏసీబీ డీఎస్పీ సీహెచ్ బాలకృష్ణ ఆధ్వర్యంలోని బృందం దాడి చేసి ఇద్దరినీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుంది. డీవైఎస్‌ఓ పరిధిలోని వాలీబాల్ అకాడమీలో 40 మంది క్రీడాకారులు ఉన్నారు. వీరికి గత ఆగస్టులో ఏర్పాటు చేసిన ఆహార క్యాటరింగ్‌కు సంబంధించి కాంట్రాక్టర్‌కు రూ.3.10 లక్షల బిల్లులు రావాల్సి ఉంది. ఈ బిల్లులు మంజూరు చేసేందుకు డీవైఎస్‌ఓ, టైపిస్ట్ కలిసి రూ.లక్ష లంచం డిమాండ్ చేశారు. దీంతో క్యాటరింగ్ కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి సూచన మేరకు గురువారం కార్యాలయంలో డబ్బులు అందజేస్తుండగా అధికారులు దాడి చేసి ఇద్దరినీ పట్టుకున్నారు.

బలహీనపడిన అల్పపీడనం

సాక్షి, అమరావతి: తూర్పు తెలంగాణ, దాన్ని ఆనుకుని ఉన్న కోస్తాంధ్రపై కొనసాగిన అల్పపీడనం గురువారం బలహీనపడినట్లు వాతావరణ శాఖ తెలిపింది. దానికి అనుబంధంగా ఉన్న ఉపరితల ఆవర్తనం అదే ప్రాంతంలో సముద్రమట్టానికి 3.1 నుంచి 4.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోందని వెల్లడించింది. దీని ప్రభావంతో శుక్ర, శనివారాల్లో కోస్తాంధ్ర, యానాంలలో ఒకటి రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతో పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాయలసీమలో తేలికపాటి

ప్రజాస్వామ్య వ్యవస్థపై కాంగ్రెస్ విష ప్రచారం

- వరుస ఓటములు జీర్ణించుకోలేక కక్ష సాధింపు చర్యలు
- 2028లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం: బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు రాంమాధవ్



సాక్షి, హైదరాబాద్: ప్రజాస్వామ్య వ్యవస్థపైనే కాంగ్రెస్ పార్టీ విష ప్రచారం సాగిస్తోందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు రాంమాధవ్ విమర్శించారు. కాంగ్రెస్‌కు దేశవ్యాప్తంగా ఎన్నికల్లో ప్రజామోదం దక్కడం లేదన్నారు. వరుస ఓటములను జీర్ణించుకోలేక ఆ పార్టీ దేశ ప్రజాస్వామ్య వ్యవస్థల విశ్వసనీయతపైనే బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావుతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రజల మద్దతుతో గెలిచిన బీజేపీ విజయాలను తప్పుడు మార్గాల్లో సాధించినవిగా చిత్రీకరించడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. 1975లో అలహాబాద్ హైకోర్టు ఇందిరాగాంధీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డారని తీర్పునిచ్చినప్పటికీ రాజీనామా చేయకుండా ఎమర్జెన్సీ విధించారని రాంమాధవ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. 1987లో జమ్మూకశ్మీర్‌లో రాజీవ్‌గాంధీ, ఫరూక్ అబ్దుల్లా కలిసి ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడ్డారని, వాటి ప్రభావంతో అక్కడ తీవ్రవాదం పెరిగిందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంపై చిత్తశుద్ధి ఉన్న పార్టీ అయితే పార్లమెంట్‌లో చర్చలకు రావాలని, రోడ్లపై ఆరోపణలు చేయడం సరికాదని రాహుల్‌గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఏకైక తిరుగులేని ప్రత్యామ్నాయం బీజేపీయే అని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి, ప్రజావ్యతిరేక విధానాలపై క్షేత్రస్థాయిలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రకటించారు. అమిత్‌షా పాల్గొన్న హైదరాబాద్ పాదయాత్రతోపాటు నిర్మల్ మహాపాదయాత్రకు ప్రజల నుంచి స్పందన వచ్చిందన్నారు. తెలంగాణ ఏర్పాటుకు బీజేపీ గతంలోనే పోరాడిందని గుర్తుచేస్తూ... 2028లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని రాంమాధవ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి, ఎంపీలు అర్వింద్, విశ్వేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ వలలో విశ్రాంత ఇంజనీర్..

ఫేస్‌బుక్ ప్రకటన నమ్మి రూ.1.28 కోట్లు పోగొట్టుకున్న వైనం

నిజాంపేట్: స్టాక్ ట్రేడింగ్‌లో అధిక లాభాలు ఇప్పిస్తామంటూ సైబర్ నేరగాళ్లు వేసిన వలలో చిక్కుకుని బాచుపల్లిలోని హిల్ కౌంటీ అపార్ట్‌మెంట్స్‌కు చెందిన 68 ఏళ్ల విశ్రాంత మెకానికల్ ఇంజనీర్ రూ.1,28,49,224 పోగొట్టుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. సెప్టెంబర్‌లో ఫేస్‌బుక్‌లో కనిపించిన ట్రేడింగ్ ప్రకటనను క్లిక్ చేయగా అది ఆయన్ను వాట్సాప్‌కు తీసుకెళ్లింది. అక్కడ దివ్య అయ్యర్ అనే మహిళ తనను 'ఈక్విరస్ సెక్యూరిటీస్ లిమిటెడ్'రిలేషన్‌షిప్ మేనేజర్‌గా పరిచయం చేసుకుని, ఆయన్ను 'బి617 ఈక్విరస్ గ్రోత్ ఎక్స్ఛేంజ్ నెట్‌వర్క్'పేరుతో ఉన్న వాట్సాప్ గ్రూపులో చేర్చింది. 108 మంది సభ్యులున్న ఆ గ్రూపులో పలువురు భారీ లాభాలు వచ్చినట్లు ప్రదర్శించడంతో బాధితుడు నమ్మారు. ప్రొఫెసర్ ఎన్. శివరామన్ నేతృత్వంలో పనిచేస్తున్నట్లు చెప్పుకున్న నిందితులు, ఇన్‌స్టిట్యూషనల్ షేర్లు, నెగోషియేటెడ్ ట్రేడ్ స్టాక్స్, ఐపీఓ అలాట్‌మెంట్ల ద్వారా 10 శాతం లాభం, జీరో కమీషన్, రోజువారీ విత్‌డ్రా సౌకర్యం ఉంటాయని నమ్మబలికారు. సెప్టెంబర్ 8న యాప్‌లోని కస్టమర్ సపోర్ట్ డ్యాష్‌బోర్డ్ ఇచ్చిన ఖాతా వివరాలకు బాధితుడు తొలుత రూ.లక్ష జమ చేశారు. నమ్మకం కలిగించేందుకు అందులో నుంచి రూ.72,000 విత్‌డ్రా చేసుకునే అవకాశం ఇచ్చారు. అనంతరం సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 28 వరకు వచ్చిన లాభాలను మళ్లీ పెట్టుబడిగా పెట్టేలా ప్రేరేపిస్తూ పలు తేదీల్లో వేర్వేరు వ్యక్తులు, సంస్థల పేర్లతో ఉన్న బ్యాంకు ఖాతాలకు డబ్బు బదిలీ చేయించారు. ఇందుకోసం ఆయన తన ఎస్‌బీఐ, ఐసీఐసీఐ ఖాతాలతో పాటు కుటుంబ సభ్యులు, బంధువుల ఖాతాలను కూడా ఉపయోగించారు. చివరకు యాప్‌లో రూ.15.22 కోట్ల లాభం కనిపిస్తున్నట్లు చూపించారు. అక్టోబర్ 29న విత్‌డ్రాకు అవకాశం ఇస్తున్నామంటూనే, ముందుగా 15 శాతం కమీషన్ అంటే రూ.2.06 కోట్లు చెల్లించాలని నిందితులు డిమాండ్ చేశారు. ఆ మొత్తాన్ని తన నిధుల్లోంచే మినహాయించుకోవాలని బాధితుడు కోరగా, కంపెనీ విధానాలకు విరుద్ధమంటూ వారు తిరస్కరించారు. దీంతో మోసపోయినట్లు గ్రహించిన ఆయన చెల్లించే స్తోమత లేదంటూ సమయం కోరుతూ వచ్చి సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించాడు. నకిలీ యాప్ యజమానులు, నిర్వాహకులతో పాటు ఐదు వాట్సాప్ నంబర్ల వినియోగదారులను నిందితులుగా పేర్కొన్నారు.

ఎన్‌సిసి లిమిటెడ్

NCC
www.ncclimited.com

CIN: L72200TG1990PLC011146
నమోదిత కార్యాలయం : ఎన్‌సిసి హౌస్, మాదాపూర్, హైదరాబాద్–500 081
టెలిఫోన్ : 040–23268888, ఫ్యాక్స్ : 040–23125555, ఇ–మెయిల్ : ho.secr@nccltd.in

30 సెప్టెంబర్, 2026తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరం కొరకు ఆడిట్ చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశము

(₹ కోట్లలో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్			కన్సాలిడేటెడ్		
		30.09.2026 ముగిసిన త్రైమాసికం	30.09.2026 ముగిసిన అర్ధ సంవత్సరం	30.09.2025 ముగిసిన త్రైమాసికం	30.09.2026 ముగిసిన త్రైమాసికం	30.09.2026 ముగిసిన అర్ధ సంవత్సరం	30.09.2025 ముగిసిన త్రైమాసికం
		ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి (నోట్ 3 రిఫర్ చేయండి)	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి
1	మొత్తం ఆదాయం	4,956.71	9,909.16	3,775.06	6,041.68	11,884.16	4,585.06
2	ఈ కాలానికి నికర లాభం (పన్ను, అసామాన్య మరియు / లేదా అసాధారణ అంశాలకు ముందు)	218.19	471.70	117.94	268.99	577.43	206.63
3	పన్నుకు ముందు కాలానికి నికర లాభం (అసామాన్య మరియు/ లేదా అసాధారణ అంశాల తర్వాత), అసోసియేట్స్ యొక్క లాభం / (నష్టం) వాటా తరువాత	218.19	471.70	117.94	269.85	581.49	208.62
4	పన్ను తర్వాతి కాలానికి నికర లాభం (అసామాన్య మరియు/ లేదా అసాధారణ అంశాల తర్వాత), అసోసియేట్స్ యొక్క లాభం / (నష్టం) వాటా తరువాత	163.17	350.48	101.88	198.84	427.74	167.33
5	దిగువ వాటికి సంబంధించదగినవి:						
	కంపెనీ యొక్క షేర్ హోల్డర్లు				184.29	400.69	154.70
	నాన్–కంట్రోలింగ్ వడ్డీలు				14.55	27.05	12.63
6	ఈ కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (ఈ కాలానికి లాభం (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) కలిగి ఉంది)	163.14	349.29	101.74	198.86	427.85	167.38
7	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఫేస్ వాల్యూ ఒక షేర్‌కు రూ. 2/–)	125.57	125.57	125.57	125.57	125.57	125.57
8	ఒక షేర్‌కు ఆర్జనలు (ప్రతీదీ రూ. 2/–) – బేసిక్	2.60	5.58	1.62	2.93	6.38	2.46
	– డైల్యూటెడ్	2.60	5.58	1.62	2.93	6.38	2.46

సూచనలు:

1. పైన తెలిపినది SEBI (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీల వద్ద దాఖలు చేయబడిన ముగిసిన త్రైమాసికం/అర్ధ సంవత్సరం స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సవివరమైన ఫార్మాట్ యొక్క సారాంశం. ముగిసిన త్రైమాసికం/అర్ధ సంవత్సరం స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మాట్ కంపెనీ వెబ్‌సైట్ (www.ncclimited.com)లో మరియు BSE (www.bseindia.com) & NSE (www.nseindia.com) వెబ్‌సైట్లలో లభిస్తాయి.
2. NCC లిమిటెడ్ ("ది కంపెనీ") యొక్క ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క పై స్టేట్‌మెంట్, కంపెనీల చట్టం, 2013 ("ది యాక్ట్")లోని సెక్షన్ 133 క్రింద, దాని క్రింద జారీ చేయబడిన సంబంధిత నియమాలతో చదువబడే పేర్కొన్న ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ ("Ind AS") కు అనుగుణంగా, భారతదేశంలో సాధారణంగా అంగీకరించే ఇతర అకౌంటింగ్ నియమాలు మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (SEBI) ద్వారా జారీ చేయబడిన మార్గదర్శకాల ప్రకారం తయారు చేయబడినవి మరియు ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు 05 నవంబర్, 2026న నిర్వహించిన వారి సమావేశంలో డైరెక్టర్ల బోర్డు ద్వారా ఆమోదించబడినవి. స్టాట్యుటరీ ఆడిటర్లు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలపై పరిమిత సమీక్ష నిర్వహించారు మరియు దానిపై మార్పులేని నివేదికను జారీ చేశారు.
3. గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT), హైదరాబాద్ వారి ద్వారా ఆమోదించబడిన 30 జనవరి, 2026 తేదీ గల ఉత్తర్వు ప్రకారం విలీనీకరణ పథకానికి అనుగుణంగా, బిజినెస్ కాంబినేషన్స్‌పై Ind AS 103కు అనుబంధం C ద్వారా అవసరమైన విధంగా 01 ఏప్రిల్, 2024 నుండి వర్తింపుతో కంపెనీతో NCC ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హోల్డింగ్స్ లిమిటెడ్ (పూర్తిగా స్వంతమైన సబ్సిడరీ) విలీనమైనది. ఆ ప్రకారం, పూర్తిగా స్వంతమైన సబ్సిడరీ యొక్క ఆర్థిక సమాచారం కంపెనీ యొక్క ఆర్థిక ఫలితాలలో చేర్చబడినవి మరియు 30 సెప్టెంబర్, 2025 నాటికి ముగిసిన త్రైమాసికం కోసం మరల తెలుపబడినవి.

బోర్డు ఉత్తర్వు ద్వారా
NCC లిమిటెడ్ తరఫున

ప్రదేశం : హైదరాబాద్
తేది : 05.11.2026

A.A.V. రంగరాజు
మేనేజింగ్ డైరెక్టర్